పత్రము

1. పత్రంలోని ముఖ్య భాగాలు?

జ. 1) పత్ర పీఠం 2) పత్ర వృంతం 3) పత్ర దళం

2. కణుపు వద్ద కాండానికి అతుక్కొని ఉండే పత్ర దిగువ భాగాన్ని ఏమంటారు?

జ. పత్ర పీఠం

3. పత్ర దళాన్ని పత్ర పీఠంతో కలిపే కాడ వంటి నిర్మాణం?

జ. పత్ర వృంతం

4. పత్రానికి ఆధారాన్నిచ్చి నీరు, పోషక పదార్థాల సరఫరాలో తోడ్పడేది?

జ. పత్ర వృంతం

5. పత్రంలో ఆకుపచ్చగా విస్తరించిన భాగాన్ని ఏమంటారు?

జ. పత్ర దళం

6. పత్రంలో జరిగే ముఖ్యమైన పనులన్నీ ఎక్కడ జరుగుతాయి?

జ. పత్ర దళంలో

7. పత్ర దళంలో శాఖలుగా విస్తరించిన ఉబ్బెత్తు నిర్మాణాలను ఏమంటారు?

జ. ఈనెలు

8. పత్ర దళం మధ్యలో ఉండే పొడవైన ఈనెను ఏమంటారు?

జ. నడిమి ఈనె

9. బ్రయోఫిల్లమ్ మొక్కలో శాఖీయోత్పత్తి జరిగే మొక్క భాగం?

జ. పత్రం

10. బాష్పోత్సేకం అనే ప్రక్రియ ద్వారా నీరు, లవణాల రవాణాను క్రమబద్ధీకరించేది?

జ. పత్రం

11. పత్రం ఉపరితలానికి, కాండానికి మధ్య ఉండే కోణం?

జ. గ్రీవము

12. పత్ర పీఠానికి ఇరువైపులా ఉన్న పార్శ్వ ఉపాంగాలనేమంటారు?

జ. పత్ర పుచ్ఛాలు

13. ఆశ్లేషిత పత్ర పుచ్ఛాలు ఉన్న మొక్కలు ?

జ. రోజా, వేరుశేనగ

14. గ్రీవ పుచ్ఛాలు ఉన్న మొక్కలు ?

జ. టాబర్నిమాంటానా, గార్టీనియా

15. పత్రపుచ్ఛాల రూపాంతరాలు?

జ.
1) పత్రాకార పత్ర పుచ్ఛాలు → పైసమ్, లాధిరస్
2) నులితీగల వంటి పత్ర పుచ్ఛాలు → స్మైలాక్స్
3) మొగ్గ పొలుసులు → ఫైకస్, మాగ్నోలియా
4) కేశాల వంటివి → అనకాంఫ్‌సెరాస్

16. పత్ర వృంతాల రకాలు?

జ.
1) చత్రాకార పత్రవృంతం → నింఫియా
2) రెక్కవంటి పత్ర వృంతం → సిట్రస్, డయోనియా
3) నులితీగ వంటి పత్రవృంతం → క్లిమాటిస్, ట్రోపియోలమ్
4) స్పాంజి వంటి పత్రవృంతం → ట్రాపా, ఐకార్నియా
5) ప్రభాసనం → ఆకేసియా, ఆక్సాలిస్
6) కంటకం → క్విస్ కాలిస్

17. ప్రతి కణుపు వద్ద ఒకే పత్రం ఉంటూ ఏకాంతరంగా అమరి ఉండే దాన్ని ఏమంటారు?

జ. ఏకాంతర పత్ర విన్యాసం

18. పత్ర విన్యాసం రకాలు?

జ. 1) అభిముఖ ఉపరిస్థిత పత్ర విన్యాసం → క్విస్ క్వాలిస్
2) అభిముఖ డెకుస్సెట్ → కెలోట్రోపిస్, ల్యూకాస్
3) చక్రీయ పత్ర విన్యాసం → నీరియం హైడ్రిల్లా
4) మొజాయిక్ పత్ర విన్యాసం → అకాలిఫా, బిగోనియా

19. పత్ర దళంలో ఈనెలు అమరి ఉండే విధానాన్ని ఏమంటారు?

జ. ఈనెల వ్యాపసం

20. ఈనెల వ్యాపనం-రకాలు?

జ. 1) జాలాకార ఈనెల వ్యాపనం → స్మైలాక్స్, డయాస్కోరియా, అలోకేసియా
2) సమాంతర ఈనెల వ్యాపసం → ఎరాంజియం, కాలోపిల్లమ్
3) పిచ్ఛాకార సమాంతర ఈనెల వ్యాపనం → మ్యూసా, కెన్నా

21.1 విషమ పిచ్ఛాకార సంయుక్త పత్రాలు ఉన్న మొక్కలు ?

జ. అజాడి రెక్ట

21.2 సమ పిచ్ఛాకార సంయుక్త పత్రాలు ఉన్న మొక్కలు ?

జ. కాసియా, టామరిండస్

22. సమద్విపార్శ్వ పత్రాలు ఉన్న మొక్క?

జ. యూకలిప్టస్

23. ఒకే మొక్క వేర్వేరు కణుపుల వద్ద వివిధ రకాల పత్రాలు ఉత్పన్నం అవడాన్నేమంటారు?

జ. భిన్న పత్రోత్పత్తి

24. భిన్న పత్రోత్పత్తి రకాలు?

జ. 1) ఆవరణ సంబంధ భిన్న పత్రోత్పత్తి → లిమ్నోసిల్ల, రానంకులస్
2) అభివృద్ధి సంబంధ భిన్న పత్రోత్పత్తి → అకేషియా
3) ఆకృతి సంబంధ భిన్న పత్రోత్పత్తి → సెలాజినెల్లా, ఆర్టోకార్పస్

25. పత్రం మొత్తం కాని, కొంత భాగం కాని రూపాంతరం చెంది వాడి వంటి నిర్మాణం ఏర్పడితే దాన్నేమంటారు?

జ. కంటకం. ఉదాహరణకు సిట్రస్, జిజిఫస్

26. ప్రభాసనం చూపే మొక్కలు ?

జ. అకేషియా మెలనోజైలాన్

27.1 చెంచా ఆకారపు బోను పత్రాలు ఉన్న మొక్క?

జ. డ్రోసిరా

27.2 కూజా ఆకారపు బోను పత్రాలు ఉన్న మొక్క?

జ. నెపంధిస్

27.3 తిత్తుల వంటి ఆకారపు బోను పత్రాలు ఉన్న మొక్క?

జ. యుట్రిక్యులేరియా

27.4 పుస్తకాకార బోను పత్రాలు ఉన్న మొక్క ?

జ. డయోనియా

28. పత్ర దళం కాకుండా పత్రంలోని ఏ భాగమైనా కిరణజన్య సంయోగ క్రియ జరిపే విధంగా మారితే దాన్నేమంటారు?

జ. ప్రభాసనం.